# వానరహస్తం

నిడదవోలు మాలతి




చేసిన తప్పు నలుగురిముందూ ఒప్పుకోకపోయినా, తప్పు చేసినానని తెలుసుకుని, దాన్ని దిద్దుకోడానికి నాకు చేతనైన ప్రయత్నం చేసి, చేశానన్న సంతృప్తితో హాయిగా నిద్రపోయాను రాత్రి. కన్నుమూసి తెరిచేసరికి ఎనిమిది గంట లయిపోయింది.

కరెంటు ఫెయిలయిందేమో ఖ కిరంజ వినిపించలేదు. వంటింట్లోంచి ఎవర్నో ఉద్దేశించి అమ్మ చేస్తున్న పుణ్యాహవాచనం అస్పష్టంగా వినిపిస్తోంది. దుప్పటి ఓ పక్కకి తన్నేసి, హుషారుగా లేచాను టూత్ బ్రష్ అందుకోబోతుంటే టేబుల్ లైటు పక్కనే పది రూపాయలనోటు బొత్తి కనిపించింది.

అట్టే దానివేపు చూస్తుంటే "లెక్క పెట్టుకో. సరిగ్గా ఇరవై అయిదుంటాయి" అన్నట్టనిపించింది. నిన్ననే బాంకీనుంచి డ్రాచేసి ఆ నోట్లు అలాగే తీసుకొచ్చి అమ్మదగ్గిరిచ్చాను. అమ్మ ఆడబ్బు తీసుకోవడం నాకు బాగా జ్ఞాపకం ఉంది.

"....అవునే. వెధవ ఒళ్ళుకొవ్వెక్కి ఉన్నాడు." వాళ్ళూ వీళ్ళూ తిన్న ప్లేట్లలో మిగిలిన ఎంగిలిముక్కలు తింటూ రోడ్ల వెంట తిరుగుతున్న వెధవని రెండు అక్షరమ్ముక్కలు చెప్పించి నిక్షేపంలాటి నౌకరీ చేసుకోరా అని పంపించినందుకు ........"

అమ్మ మాటలు ఈమాటు స్పష్టంగా తెలుస్తున్నాయి. అమ్మ మాటాడుతున్నది. పనిమనిషి నూకాలుతో ఆశీర్వదిస్తున్నది దాని కొడుకు ముత్తయ్యని

"ఏమిటమ్మా" — అన్నాను వంటింటి గుమ్మంలో నిలబడి.

"చూడరా—వాడి కావరం. వేలెడంత వెధవగా ఉన్నపుడు సుందరికి స్కూలికి కాఫీ తీసుకెళ్ళమని మనం కదూ పని నేర్పింది—"

నాకు తెలీదు - నాచదువంతా తాతగారింట్లో సాగింది.

"మళ్ళీ ఆ మధ్య ఎక్కడో కాకా హోటల్లో తిని తిరుగుతున్నాడని ఈ ముండ నెత్తీ నోరు బాదుకుంటే మళ్ళీ వాడిని పిలిచి, స్కూల్లో చేరమని బుద్ధి చెప్పి డబ్బిచ్చి పంపించాను...."

నాకు తెలీదు.

"వాడు ఫోర్త్‌ఫారం కొచ్చేసరికి - నాకు పూజకు నాలుగు పువ్వులు కోసుకు రావడం నామోషి అయిపోయింది. కోటి పిల్లలు వేళాకోళం చేస్తారు నేనట్లాంటి పనులు చెయ్యను అన్నాడు "వెధవ కాలోలు.

"ఇప్పుడు ఉద్యోగంలో పోనీ గదా అని సాయం చేయబోతే 'ఆ డబ్బు ఆ బాబుకే యిచ్చి. నా తప్పు నేనే కాసుకోగలను అన్నాడుట. నేను తప్పుచెయ్యందే నేనెందుకు డబ్బుకట్టాలని లాపాయింట్లు తీస్తున్నాడుట నీతిమాలిన వెధవ."

నాకు కడుపులో దేవినట్టయింది. "వాడ్ని ఒక్కమారు కలుసుకోమను" అన్నాను - ఎందుకో నాకే తెలీకుండా. నాకు వాణ్ణి మెచ్చుకోవా లనిపిస్తోంది. తక్కువ జాతివాడు వాడుకాదు. నేనేఅని నా అంతరాత్మ ప్రబోధిస్తోంది.

"ఎందుకూ - నువ్వు చెప్తే మాత్రం వింటాడా?— ఆజా తీరే అంత. నాలుగు వేళ్ళూ నోట్లో కెళ్ళేసరికి, కళ్ళు నెత్తి కెక్కుతాయి. ఆతీసికెళ్ళినడబ్బు ఎక్కడ తగలెట్టాడో, మళ్ళా డబ్బిచ్చి ఉద్యోగం నైనా నిలబెట్టుకోరా అంటే వాడికి తీపి ఒగలాగిందేం?

నిన్నటివరకు వాడు నిర్దోషే అని నమ్మిన అమ్మకూడా ఇవాళ 'ఆ తీసి కెళ్ళిన డబ్బు' అంటోంది!

బాత్‌రూంలోకి వెళ్ళి మొహం కడుక్కొచ్చి కాఫీగ్లాసుతో హాల్లో కూచున్నాను. ఆరోజు పేపరు చూస్తున్నాను. ఏముంది?— హత్యలూ, దొంగతనాలు, రైలు ప్రమాదాలు— బస్సుప్రమాదాలు— మరణించినవారి సంఖ్య, గాయపడినవారి సంఖ్య—

ముత్తయ్య తప్పు చేశాడా? లేదా? చేశాడా? లేదా? చేసిన తప్పుకి, వేసిన శిక్షకి సమన్వయం కుదిరిందా? లేదా? లేదా? కుదిరిందా?!!

మూడు రోజులకిందట డిస్పాచి సీటులో ఉన్న సావిత్రి వచ్చి "సార్" అంటూ ఏడ్చేసింది - ఆడపిల్లల్ని ఆఫీసుల్లో వేసుకుంటే ఇదీ బాధ. "ఏంతల్లీ! డబ్బు విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలీదా? నీ డబ్బయితే అంత సాదాగా టేబుల్‌మీద రెండువందలయాభై రూపాయలు పెట్టేసి చక్కర్లు కొడతావా?"

"అదికాదుసార్ ...."

"ఏదికాదు. నువ్వు డబ్బు టేబుల్ మీద పెట్టలేదా ?"

"అదికాదుసార్"

"లేదూ ?"

"పెట్టావండీ,

మరి".

"బ్రాంచి ఆఫీసు ముత్తయ్య అప్పుడే వచ్చేడండీ, ట్రెజరీకిపంపడానికి ఇక్కడ ప్యూనెవరూ లేరు. ముత్తయ్య అంటే వెళ్తాడు కదా- అని."

ఇదంతా మీ సూపరెండెంటు చెప్పా డమ్మా.

"అవి ముత్తయ్యచేతి కిచ్చావండీ-"

"చేతికిచ్చావా ?"-సూటిగా మొహం లోకి చూస్తూ, ప్రశ్నించాను.

"అహఁ. అంటే-చేతికివ్వలేదండీ.... నువ్వు వెళ్ళేటప్పుడు ఈ ఫారమూ, డబ్బూ తీసుకెళ్ళి ట్రెజరీలో కట్టెయ్అని చెప్పానండీ."

చెప్పడానికీ, చేతిలో పెట్టడానికి నీ పరిభాషలో భేదం లేదేమిటి ?"

అన్నాను. ఆ అనడంలో నా మన సులో లేనిఅభిప్రాయాలు స్ఫురించాయి. సావిత్రి కళ్ళు ఆశతో మెరిశాయి.

"క్షమించండి సార్ !"

"క్షమిస్తానమ్మా- అది చాలాసులభం కూడాను. నాఅంతరాత్మ ప్రబోధంకూడా అలాగే ఉంది. కాని ఆఫీసుడబ్బు అలా ఎక్కడ పడితే అక్కడ మాయ మవు తుంటే ఆడిటర్సు, మేనేజిమెంటూకూడా సంతోషించరమ్మా."

"సార్— మీరే దిక్కుసార్. ఇంట్లో పరిస్థితులు మీక్కూడా తెలుసుసార్."

అవును- విన్నాను. పూటకు ఎనిమిది కంచాలు లేస్తాయి. కాని నెలసరి ఆదా యము ఈ పిల్ల కొచ్చే నూట దెబ్బై మాత్రమే.

"ఇప్పటికే చాలా అప్పు లున్నా యండీ" మా పెద్ద తమ్ముడు చదువు కూడా మాన్పించేశాం."

"ఊఁ" అన్నాను తల ఫైల్లో దూర్చేస్తూ.

"మరిఅంత అజాగ్రత్త అయితే ఎలాగ ఉద్యోగంలో."

"అజాగ్రత్త కాదండీ చిన్నతమ్ముడు సైకిల్ కింద పడ్డాడనిఎవరో చెబితే,తొంద తొందరగా వెళ్ళిపోయానండీ...."

"డబ్బు టేబుల్మీద పారేసి...."

ముత్తయ్యతో చెప్పానండీ."

"సరే. నీ పనిచూసుకో." అన్నాను. అంత సంసారం ఈదుతున్న ఆడపిల్ల ఉద్యోగం నిలపమని ప్రాధేయపడుతోంది పోని ఆడబ్బు నేనేయిచ్చి కట్టేస్తే ఆ అమ్మాయి ముందు మిస్‌ప్రోపియేట్ చేసి నట్టు ఒప్పుకోవాలి. బ్లాక్‌మార్కు- ప్రమో షన్ రావలసిన పిల్ల— కుటుంబానాదు కుంటున్న పిల్ల -

సాయంత్రం మళ్ళీ కనిపించింది. మర్నాడు కనిపించమన్నాను మర్నాడు ఆఫీసుకు వెళ్ళగానే మళ్ళీ కనిపించింది. ఆపద్బాంధవా! ఏం చెయ్యను? ఏం చెప్పను-

"ఎలాగైనా నన్ను ఈ చిక్కులోంచి బయటపడి— మీకు నా ఫామిలీఅంతా ఆ జన్మాంతం కృతజ్ఞులమయి ఉంటాం.

ఆ కళ్ళు— వాటినిండా నీళ్ళు

అప్పుడేం చెప్పను? సరిగ్గా గుర్తు రావడం లేదు? "అదే ప్రాసిక్యూ" అన్నట్టు జ్ఞాపకం- ఏది ప్రాసి క్యూ ట్ నా వా? -- ముత్తయ్య పేరు నేను suggest చేశా - అమ్మాయిఅంటే, నేను తలూపేనా?- ఉహూఁ ఏమైందో వివరంగా జ్ఞాపకం రావడంలేదు. అంతకుముందు బ్రాంచి మేనేజరు వచ్చి కొత్తగా ఉద్యోగంలో చేరిన ముత్తయ్యగురించి చెప్పాడు పని సరిగ్గా చెయ్యడంలేదనీ, పొగరుబోతు అనీ, నమ్మకస్తుడు కాదనీ, ఎక్కడికి పంపినా ఆపూటంతా రాడనీ.... ఏవేవో చెప్పాడు ఇవన్నీనేను సావిత్రితో ఎందుకు చర్చించేనో జ్ఞాపకంలేదు. సావి త్రికి ఇవన్నీ చెప్పవలసిన అవసరంలేదు. అయినా చెప్పేను.

"ఆడబ్బు ముత్తయ్య తీసుకుని తీసు కోలేదని బుకాయించడానికి అవకాశం ఉంది కదండీ" అంది సావిత్రి. ఆ పిల్ల మొహంలో సుమారంలో లైట్‌హౌస్ కనిపించి నట్టనిపించింది. "కావొచ్చు. ముత్తయ్యలాంటి వాళ్ళు తొందరపడి వచ్చేస్తే ఉండొచ్చు ఆ సీటు దగ్గిరికి"-


మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఖాతాదారులకు మా సంక్రాంతి శుభాకాంక్షలు

Phones : Office : 299
Resi : 499

మా వద్ద అన్నిరకములైన రమ్, జిన్, బీర్, వైన్స్, విస్కీ, బ్రాంది సరసమైన ధరలకు దొరకును.

పద్మజ వైన్స్
గాంధిచౌక్ తెనాలి

★

సాగర్ వైన్స్
నాజ్‌బిల్డింగ్స్, గుంటూరు.

అన్నాను. ఆ అనడంలో హెచ్చరికలేదు స్లిప్పరీగ్రౌండ్‌లో అడుగెట్టానని అప్పుడు అనుకోలేదు–

"కావి ముత్తయ్యకి ప్రత్యేకం చెప్పావండి. చల్యాఫారులో డబ్బుపెట్టి బల్లమీద పెడుతున్నావ"ని– సావిత్రి ఎక్కడికి వడిపిస్తోందో తెలుస్తూనే ఉంది.

జరిగింది జరిగినట్టు ఒక కాగితంమీద వ్రాసియ్యి తరవాత చూస్తాను" అన్నాను.

నేను సావిత్రికి చెప్పింది అంతేఅనుకుంటాను. నాకు అలాగే జ్ఞాపకం. సావిత్రి మాత్రం తానుఆడబ్బు పాచలాన్‌ఫారం ముత్తయ్యచేతి కిచ్చినట్టు, అలా ఇచ్చినందువల్ల బాధ్యత, విధి నిర్వాహణలో తనలోపం లేనట్టు వ్రాసియిచ్చింది. ఆ కాగితంమీద నేను సంతకం పెట్టేను. దాని మీద సూపరెంటెండెంటు నోట్ తయారు చేశాను. దానిమీద సంతకం పెట్టేను.

ఆ సాయంత్రం ఇంటి కొచ్చేసరికి "నంపేసినాడు బాబో"అంటూ మాకాళు నా కాళ్ళు పట్టుకుంది.

"ఏంవిటయిందమ్మా" అన్నాను చిరాగ్గా."

అమ్మచెప్పింది– దానికొడుకు ముత్తయ్య చెంగల్రావుపేట అదేదో ఆఫీసులో పనిచేస్తున్నాడు. ఆ దేవరో అమ్మాయి రెండొందల్రూపాయలు పారేసుకుంటె అదివీది మీదకితోసి, ఆ డబ్బు కట్టమన్నార్ట "

"చచ్చేను బో. జగద్రక్షకా– నన్ను నేనెలా కాపాడుకోను–

"కల్లూ వొల్లూ తిప్పుకుంటూ కబుర్లు చెప్పే ఆడకూతురవి. ఆయమ్మనాగ్గేసి,




ఆ ఆఫీసరుబాబు నా కొడుకుపొట్ట కొట్టేసి డు."

"సరేలే. నువ్వింటికి పో. తర్వాత చూస్తాను" – అన్నాను.

ఆ రాత్రి అమ్మగారు రికమెండ్ చేసింది వాడికేసు. వాళ్ళఇన్నాళ్లో రెండొందలు ఎక్కడున్నుంచి తేగలరంది. కుర్ర వెధవ చిన్నప్పట్నుంచి నా కళ్ళముందు పెరిగినవాడు అంది. వాడుఅసలుఆడబ్బు తియ్యలేదుట. వాడు అలాంటి వాడు కాదట. ఆఖరికి అన్నాను– "లేదమ్మా– వాడి ఆఫీసరు నాకుచెప్పాడు– ఆఫీసులో సరిగ్గా పనిచెయ్యడట లక్ష్యం లేదుట." అని.

"అయితే అందుకని చెయ్యని నేరాలు వాడినెత్తిన రుద్దుతారుట్రా? తప్పొకటీ శిక్షొకటీనా?"

ఏం సమాధానం చెప్పను?

అందుకే నిన్నడబ్బు తెచ్చియిచ్చి, "ముందు ఈ డబ్బు ట్రెజరీలో కట్టేమను తర్వాత చూస్తాను." అన్నాను. అలా అన్నప్పుడు వాడి ఉద్యోగానికి మాత్రం ఏ ముప్పూరాకుండా చూడాలనె అనుకు న్నాను. ఆ పని చాలాసుళువు అనికూడా అనుకున్నాను నా అంతరాత్మ అలాగే ప్రబోధించింది కూడాను– నిశ్చింతగా నిద్ర పోయాను.

తెల్లవారూనే తెలిసిన విషయం వాడు ఆడబ్బు తిరగ్గొట్టేడు. దానంతటికీ వెనక నున్న ఆఫీసరు బాబుని నేవేసన్న సంగతి అమ్మా, నూకాలు పోల్చుకోలేదు కాని– వాడికి తెలుసు–

"ఇదన్యాయం, నానెందుకట్టాలా డబ్బు. నాకియ్యలేదు నాకేటీ తెలీదు. జైల్లోకే పోతానుగాని, నానుచెయ్యని తప్పు నేనెందు కొప్పుకోవాలి" అన్నాడుట,

"వాడి పొగరెలా ఉందో చూడు" అంది అమ్మ–

"బాగుపడే లక్షణాల్లేవు. అడుక్కు తినిపోతాళ్ళే" అంది.

వాడికిబాగుపడే లక్షణాలు లేవని నేను బాధపడడ లేదు హాయిగా బాగు చేసే లక్షణంనాకు లేకపోయిందే అన్నదే నా చింత

Wish Best Compliments from

Grams: "BRINDAVAN" Phone: 44581 (5 Lines)

# BRINDAVAN

***Boarding, Lodging & Restaurant***

**Station Road :: HYDERABAD-1**

When have you come to Hyderabad-Stay at
Brindavan Hotal

For Homely Meals and Comfertable
Rooms with self contained situated in the Heart of the city.

105 Airy Rooms with Deticious Roof Garden for
Tea and dinner Parties. Vegitarian & Non Vegitarian too